## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్

RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక




PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 215 | సోమవారం 10 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-

# దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు

భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలకు సిద్ధమవుతున్న వేళ దేశ ప్రజలంతా 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పిలుపునిచ్చారు. మన త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం మాత్రమే కాకుండా, దేశం కోసం ఎప్పటికప్పుడు అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అందించే శక్తి అని మోదీ అభివర్ణించారు. ఆదివారం రోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందేశం ఇచ్చారు. హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ఉత్సాహంగా పాల్గొని, వికసిత్ భారత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలన్న సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రజల్ని కోరారు. ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని అభ్యర్థించారు. ఇంకా ఈ ఏడాది హర్ ఘర్ తిరంగా ప్రచారానికి ఒక ప్రత్యేకత ఉందని మోదీ పేర్కొన్నారు. మన జాతీయ గేయం వందేమాతరం రూపకల్పన జరిగి 150 ఏళు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకల్ని వందేమాతరానికి అంకితం ఇవ్వడం గర్వకారణమని వెల్లడించారు.

2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కింద ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా ప్రచారం ఇప్పుడు కోట్లాది మంది పౌరులు స్వచ్ఛందంగా పాల్గొనే జాతీయ సంప్రదాయంగా మారింది. దీని ద్వారా ప్రజలకు త్రివర్ణ పతాకంతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం సహా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల్ని గుర్తు చేసుకోవడం, దేశభక్తి, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశాలు. ఈసారి ఆగస్టు 6న హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌ను లాంఛ్ చేయగా ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### సెల్ఫీ విత్ తిరంగా, బైక్ ర్యాలీలు, ప్రత్యేక పోటీలు

ఇక 150 ఏళ్లగా 'వందేమాతరం' దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలిస్తోందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ఇండిపెండెన్స్ డే సందర్భంగా అదే స్ఫూర్తి ప్రతి వీధిలో, ప్రతి ఇంటిలో ప్రతిధ్వనించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రజలు దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఈసారి క్యాంపెయిన్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా తిరంగా యాత్రలు, తిరంగా ర్యాలీలు, తిరంగా కచేరీలు, బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. కొన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో త్రివర్ణ పతాక రంగులతో ప్రత్యేక అలంకరణలు, లైటింగ్ కార్యక్రమాలు, వినూత్న కాన్సర్ట్‌లు, రంగోలి పోటీలు కూడా ఏర్పాటు చేయనున్నారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దానితో సెల్ఫీ తీసుకొని ఆ ఫొటోను



ఘ్రుతీస్త్రఘ్రుతీఅతీఝఅస్త్రు.ఎశీఎ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని అధికారులు కోరారు.

### దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా జోరందుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పుదుచ్చేరిలో ఆదివారం రోజు ఈ హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొన్నారు. మురుగా థియేటర్ సిగ్నల్ వద్ద ఈ యాత్రను నిర్వహించగా భారీ సంఖ్యలో జనం భాగస్వాములయ్యారు. తమిళనాడులోని తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ఈ యాత్రకు హాజరయ్యారు. ఇక త్రివర్ణ పతాకం దేశ గర్వం, ఐక్యతకు ప్రతీక అన్నారు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్. ప్రధాని మోదీ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరి హృదయంలో త్రివర్ణ పతాకాన్ని భాగం చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఇక హర్ ఘర్ తిరంగా 2026ను దేశవ్యాప్తంగా దేశభక్తి పండగగా జరుపుకోవాలని మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

### 'డూ ఆర్ డై' పిలుపు స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపు

ఇంకా అండమాన్ నికోబార్ దీవుల నుంచి మణిపుర్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, సిక్కిం వరకు పలు ప్రాంతాల్లో ఆదివారం తిరంగా యాత్రలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అండమాన్ రాజధాని శ్రీ విజయపురంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రారంభించారు. ఆగస్టు క్రాంతి దివస్ సందర్భంగా ఫ్లాగ్ పాయింట్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. 1942 ఆగస్ట్ 8న మహాత్మా గాంధీ ఇచ్చిన 'డూ ఆర్ డై' పిలుపు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. భారత్ ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని దేశ ప్రయోజనాలు, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి డెహ్రాడూన్‌లోని గాంధీ పార్క్‌లో నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు వేలాది మందితో కలిసి తిరంగా యాత్ర నిర్వహించారు. జమ్మూకశ్మీర్ పుల్వామా జిల్లాలో కూడా నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో వందలాదిగా విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. మణిపుర్ ఇంఫాల్‌లో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో సీఎం ఖేమ్‌చంద్ సింగ్, సిక్కిం గ్యాంగ్‌టక్‌లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు డీఆర్ థాపా తిరంగా యాత్ర నిర్వహించారు. మొత్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత, దేశభక్తి సందేశాన్ని విస్తృతంగా చాటుతోంది.

# పీఓకేలో మారుతున్న సమీకరణాలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) అసెంబ్లీ ఎన్నికల వేళ రావల్‌కోట్ ప్రాంతం ప్రస్తుతం అశాంతి, నిరసనలతో అట్టుడుకుతోంది. ఇస్లామాబాద్ పాలకుల ఏకపక్ష నిర్ణయాలు, స్థానిక ప్రజల ఆకాంక్షల అణచివేత, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన వారి రాజకీయ ఆధిపత్యం నేపథ్యంలో దశాబ్దాలుగా స్థానికుల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న వ్యతిరేకత ఒక్కసారిగా పెల్లుబికింది. పాకిస్థాన్ ప్రభుత్వం, ఆ దేశ ఆర్మీ స్థానిక ప్రజల ఆకాంక్షలను కాలరాస్తూ, వారి రాజకీయ హక్కులను అణచివేస్తుందన్న కారణంతో పీఓకేలోని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో జులై 27 నుంచి ఆగస్టు 1 మధ్యకాలంలో ఈ ప్రాంతంలో పరిస్థితులు పూర్తిగా అదుపుతప్పాయి. స్థానిక హక్కుల పరిరక్షణను కోరుతూ ప్రజలు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు ఆగ్రహంతో భద్రతా బలగాలకు చెందిన వాహనాలను దగ్ధం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు భద్రతా బలగాలు పలుచోట్ల జరిపిన కాల్పుల్లో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించడంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.

### నిరసనలకు కారణాలు ఏంటి?

స్థానిక ప్రజల ఆకాంక్షలను పాకిస్థాన్ ఆర్మీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న అసంతృప్తి పీఓకే జనాల్లో ఉంది. దశాబ్దాల క్రితం జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చి వచ్చి స్థిరపడిన వారు రాజకీయ ఆధిపత్యం చలాయించడం ఈ అసంతృప్తికి ఆజ్యం పోసింది. స్థానిక ఆకాంక్షలను పక్కనపెట్టి, పూర్తిగా పాకిస్థాన్ జాతీయ అజెండాకు అనుకూలంగా వలసదారులు వ్యవహరించడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం తెప్పించింది. గిల్గిత్-బాల్టిస్థాన్ స్వయం ప్రతిపత్తిని కుదించేందుకు జరిగిన ప్రయత్నాలు, ఆ ప్రాంతాలను సాధారణ ప్రావిన్సులుగా మార్చాలన్న ఇస్లామాబాద్ పాలకుల ఆలోచనలు ఈ అగ్నికి మరింత ఆజ్యం పోశాయి. ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో పట్టు బిగించాలని చూస్తున్న ఇస్లామాబాద్ పాలకులు, దశాబ్దాలుగా ఇక్కడి ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ వస్తున్నారు. ఇక్కడ సరైన ప్రజాస్వామ్య వ్యవస్థను అమలు చేయకుండా ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ వచ్చింది.

### 370 రద్దు తర్వాత పరిణామాలు



2019లో ప్రధాని నేతృత్వంలోని కేంద్రం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. జమ్మూకశ్మీర్‌కు ఉన్న స్వయంప్రతిపత్తి హోదాను రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా గుర్తించింది. ఈ పరిణామం సరిహద్దు అవతలి వైపు ఉన్న పీఓకేలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ముఖ్యంగా గిల్గిత్-బాల్టిస్థాన్‌తో పాటు పీవోకేలోని ఇతర ప్రాంతాల్లో స్థానిక రాజకీయ పార్టీలకు ఓ రకంగా ధైర్యాన్ని నూరిపోసింది. ఈ ప్రాంతాలను పాకిస్థాన్ రాజ్యాంగ చట్రంలోకి బలవంతంగా తీసుకురావడానికి, ప్రత్యేక హోదాను తొలగించడానికి ప్రయత్నాలు కూడా మొదలయ్యాయి. 2020లో ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ ప్రభుత్వం గిల్గిత్-బాల్టిస్థాన్‌కు 'తాత్కాలిక ప్రావిన్షియల్ హోదా'ను కల్పించే ప్రయత్నం చేసింది. ఈ హోదా ఇస్తే అంతా ఈ ప్రాంతానికి మంచే జరుగుతుందని నమ్మించింది. కానీ, స్థానికులు దానికి ఒప్పుకోలేదు. తమ ప్రాంతానికి శాశ్వత హోదా తేలేనంత వరకు దీనిని పాకిస్థాన్‌లో అధికారికంగా కలిపేయడం చట్టవిరుద్ధమంటూ వారు నినదించారు. తాత్కాలిక హోదా ముసుగులో పాకిస్థాన్ తమ ప్రాంతాన్ని శాశ్వతంగా ఆక్రమించుకోవాలని చూస్తోందని అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ విధానాలకు వ్యతిరేకంగా ఒక కొత్త తరహా ప్రతిఘటనకు సిద్ధమయ్యారు.

### రాజకీయ ఆధిపత్యం వలసదారులదే

పీఓకే అసెంబ్లీ ఎన్నికలు జులై 27, ఆగస్టు 2, ఆగస్టు 10 తేదీల్లో మూడు విడతలుగా జరిగాయి. పీఓకే లెజిస్లేటివ్ అసెంబ్లీలో మొత్తం 53 స్థానాలు ఉండగా, జమ్మూకశ్మీర్ నుంచి వలస వచ్చిన శరణార్థుల కోసం ప్రత్యేకంగా 12 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇందులో జమ్మూ, కశ్మీర్ వారికి చెరో 6 స్థానాలను కేటాయించారు. పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఈ శరణార్థులు పాకిస్థాన్ జాతీయ పార్టీల తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రతి ఎన్నికల్లోనూ ఫలితాలను శాసిస్తున్నారు. అయితే, ఈ 12 మంది సభ్యులు పీవోకే స్థానిక ప్రజల ఆకాంక్షలను ఏమాత్రం ప్రతిబింబించడం లేదని, కేవలం పాకిస్థాన్ రాజకీయ ప్రయోజనాలే నెరవేరుస్తున్నారని స్థానికులు గట్టిగా నమ్ముతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కశ్మీర్‌ను తమ 'ధమని'గా అభివర్ణిస్తూ, వేర్పాటువాద ఉద్యమానికి మద్దతునిచ్చాయి. ఈ నేపథ్యంలో కశ్మీర్ నుంచి వచ్చిన వారిని వ్యతిరేకిస్తే అది ద్రోహంతో భావన ఒకప్పుడు ఉండేది. రానురానూ పాకిస్థాన్ ప్రభుత్వాలు వారికి ఇచ్చే ప్రాధాన్యత పెరగడం, స్థానికుల మనోభావాలను పట్టించుకోకపోవడం జరుగుతూ వచ్చింది. శరణార్థుల రాజకీయ ప్రాభవం కూడా భారీగా పెరిగింది. ఈ పరిణామాలతో స్థానిక ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి.

### అప్పుడు జమ్మూకశ్మీర్‌లో, ఇప్పుడు పీఓకేలో హింస

ఒకప్పుడు జమ్మూకశ్మీర్‌లోని 10 జిల్లాల్లో ఎన్నికలు ఉంటే భారీగా బలగాలను మోహరించేవారు. పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా బలగాలను కేటాయించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి జమ్మూకశ్మీర్‌లో లేదు.

## తెలంగాణ ఉద్యమ నాయకులు,పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు ఆర్పించిన, వరంగల్ తూర్పు ఉద్యమ నాయకులు.



**రన్ న్యూస్ :ఆగస్ట్. 9.వరంగల్. తూర్పు ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ నగరంలో, కాశిబుగ్గ జంక్షన్ నుండి పెద్ది సుదర్శన్ రెడ్డి కి,నివాళ్ళులు అర్పించడానికి బైక్ ర్యాలీగా బయలుదేరిన వరంగల్ తూర్పు ఉద్యమకారులు, కొడారి రవి , రాం పెల్లి శ్రీనివాసాచారి, టీ.జీ.ఏ. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కూరపాటి మోహన్ , పూర్వ ఐదవ డివిజన్ అధ్యక్షులు, క్యాతం రమేష్, బొలిశెట్టి అశోక్ , పోలేపాక ప్రశాంత్, నెల్సన్, మేకల కృష్ణ , సారంగం తదితరులు, బైక్ ర్యాలీలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించడం జరిగింది.

## కొమురం భీమ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య



**చర్ల, ఆగష్టు 9 (రన్ న్యూస్):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా, చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు పొదెం వీరయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ ఆదివాసీ సమాజం యొక్క నిష్కల్మషమైన మనస్తత్వం, స్వచ్ఛమైన సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయత, మంచితనం దేశానికి గొప్ప ఆదర్శమని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండలంలోని ఆదివాసీ ప్రజలు మేళతాళాలు, సంప్రదాయ నృత్యాలతో పొదెం వీరయ్యకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉత్సాహంగా సాగింది. కొమురం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను పొదెం వీరయ్య ప్రత్యేకంగా అభినందించారు. కొమురం భీమ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి ఆదివాసీ యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత నంద్యాల గంగారావుకు ఆల్ పెన్షనర్స్ నాయకుల ఘన నివాళి



**భద్రాచలం, ఆగస్టు 9(రన్ న్యూస్):** భద్రాచలంలోని ఐటీడీఏ రోడ్ కాలేజీ గ్రౌండ్ సమీపంలోని గోదావరి కన్వెన్షన్ హాల్‌లో దివంగత విశ్రాంత ఉద్యోగుల నాయకులు నంద్యాల గంగారావు పెద్దకర్మ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. ముందుగా నంద్యాల గంగారావు, అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి తదితరులు పూలమాలలు వేసి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ మాట్లాడుతూ.. నంద్యాల గంగారావు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లో కొనసాగుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, నాయకులు బన్సీలాల్, తాతోలు దుర్గాచారి, రాజలింగం, ఏ. భాస్కరరావు, పురుషోత్తం, ఎన్. జగన్మోహనరావు, సూరిశెట్టి కృష్ణ, బెల్లంకొండ టి. దాసు తదితరులు పాల్గొన్నారు. నంద్యాల గంగారావు కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు హాజరై నివాళులర్పించారు.

# పాలకుల నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలి
ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో
రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**వరంగల్ జిల్లా ఆగస్టు 09 (రన్ న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలను నిరసిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన వరంగల్ లోని జిల్లా పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరుద్యోగాన్ని ఆత్మహత్యలను పేదరికాన్ని పెంచి పోషిస్తున్నదని ఈ క్రమంలో కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు విదేశీయులకు అనుకూలంగా విధానాలను రూపొందించి అమెరికా లాంటి దేశాలకు దాసోహం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలం చెందిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్న అప్పుల భారం పెరుగుతుందే తప్ప ప్రజలకు కనీస అవసరాలు మెరుగు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 8న జైలు భరో ఆందోళనలను, ఆగస్టు 16న జరిగే జిల్లా ఏకికరణ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె



కుమారస్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు వంగల రాగసుధ మాలోతు సాగర్ ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ కనకం సంధ్య నాగేల్లి కొమురయ్య సింగతీ మల్లికార్జున్ జిల్లా నాయకులు గణిపాక ఓదెలు కేశెట్టి సదానందం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పనపు నరసయ్య ఐతం నాగేష్ ఆలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సంఘాలు వేరైనా సమరం ఒకటే. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్

దుగ్గొండి మెపా మండల కమిటీ ఎన్నిక

**దుగ్గొండి ఆగస్టు 09 (రన్ న్యూస్)** మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ) దుగ్గొండి మండల కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం దుగ్గొండి మండల తిమ్మంపేట లో నిర్వహించిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సమావేశంలో మండల కమిటీని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రకటించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ముదిరాజ్ యువత గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సంఘాలు వేరైనా సమరం ఒకటే అదే బీసీ డి నుండి బిసి ఏ సాధనే కావాలని అన్నారు.అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేట లో ముదిరాజ్ లు రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా దుగ్గొండి మెపా మండల కమిటీ ఎన్నుకుని నియామకం అయిన కమిటీ సభ్యులకు రాష్ట్ర బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు. మండల అధ్యక్షులు – దండు రాజేందర్ ( తిమ్మంపేట), ప్రధాన కార్యదర్శి – ఎద్దు కృష్ణంరాజు ( మహ్మదాపురం), ఉపాధ్యక్షులు( సంకెళ్ళ స్వామి),సహాయ కార్యదర్శి జవ్వాజి గురుదేవ్ ( నాచినపల్లి) లతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తిమ్మంపేట లో... భూమా సమ్మక్క ముదిరాజ్ కు మెపా నివాళులు వరంగల్ జిల్లా,దుగ్గొండి మండలం, తిమ్మంపేట లో భూమా సమ్మక్క ముదిరాజ్ అనారోగ్య రీత్యా పరమపదించారని తెలుసుకుని,నూతన మండల,గ్రామ కమిటీ, గ్రామ కుల పెద్దలు, సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో భూమా సమ్మక్క ముదిరాజ్ కు జోహార్ ,అమర్ రహే అంటూ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము, నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్,దండు రాజేందర్, దండు శ్రీనివాస్, మేక రాజు, దండు సందీప్, మేక నవీన్,దండు అఖిల్, మేక రాజు, దండు రాజేందర్, కోమండ్ల రఘు, మేక రమేష్, మేక రాజయ్య, దండు శంకర్, దండు శ్రీను, భాష బోయిన సురేష్, సొసైటీ అధ్యక్షుడు: నరసయ్య, డైరెక్టర్ తెప్ప రాంబాబు, మేక రాజయ్య, మేక రాజు, వార్డు మెంబర్ మేక రాజు,రేగుల కోమండ్ల రఘు, దండు సారయ్య, దండు కుమారస్వామి, మేక రమేష్ ,తెప్ప రాజు, దండు కుమారస్వామి, దండు శ్రీనివాస్, దండు రాజేందర్– ఆర్ఎంపి, దండు శంకర్, దండు అఖిల్,గంగరబోయిన నవీన్,మేక నవీన్, తేప్ప శంకర్,భాష బోయిన సురేష్, దండు అజయ్,మేక వినయ్, జటబోయిన రాజు, సుధాకర్, రవి, శ్రీను, బాషబోయిన వేణు,కుల బాంధవులు పాల్గొన్నారు.క వ్యతిరేక విధానాలను నిరసిస్తూ




ఆగస్టు 8న జైలు భరో ఆందోళనలను, ఆగస్టు 16న జరిగే జిల్లా ఏకికరణ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు వంగల రాగసుధ మాలోతు సాగర్ ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ కనకం సంధ్య నాగేల్లి కొమురయ్య సింగతీ మల్లికార్జున్ జిల్లా నాయకులు గణిపాక ఓదెలు కేశెట్టి సదానందం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పనపు నరసయ్య ఐతం నాగేష్ ఆలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు వారాల్లోనే కొత్త పింఛన్ల మంజూరు.. సోమవారం నుంచే దరఖాస్తులు!



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** ఐదు వారాల్లోనే కొత్త పింఛన్ల మంజూరు.. సోమవారం నుంచే దరఖాస్తులు!..తెలంగాణ రాష్ట్రంలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు దరఖాస్తు చేసుకున్న ఐదు వారాల్లోనే పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. దీనికోసం 'చేయూత' వెబ్‌పోర్టల్ సోమవారం నుంచి అందుబాటులోకి రానుంది.దరఖాస్తుల స్వీకరణకు 2 వారాలు, పరిశీలనకు 2 వారాలు, జిల్లా, రాష్ట్ర స్థాయి ఆమోదానికి 1 వారం గడువుగా నిర్ణయించారు.

## ఇకపై బుక్ చేసిన 3 గంటల్లోనే ఇంటికి గ్యాస్ సిలిండర్!..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** ఇండియన్ ఆయిల్ సంస్థ 'ఇండేన్ ఎక్స్‌ట్రాలైట్ నౌ' పేరుతో కొత్త సేవను ప్రారంభించింది.ఈ సేవ ద్వారా 10 కేజీల తేలికైన కాంపోజిట్ ఎల్‌పీజీ సిలిండర్‌ను బుక్ చేసిన మూడు గంటల్లోనే ఇంటికి డెలివరీ చేస్తారు.పారదర్శక బాడీతో గ్యాస్ స్థాయిని సులభంగా తెలుసుకోవచ్చు. ఇండియన్ ఆయిల్ వన్ యాప్, వెబ్‌సైట్ లేదా వాట్సాప్ (7588888824) ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఈ సిలిండర్ తేలికగా ఉండటంతో పాటు తుప్పు పట్టదు. పట్టణ ప్రాంతాల్లోని గృహాలు, ఉద్యోగ నిపుణులు, చిన్న కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ సేవను రూపొందించారు.

## నల్లబెల్లి నివాసంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ .

దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి
రూ. 2.25 కోట్ల ఆర్థికసాయం అందజేత.
పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం రూ. 2 కోట్లు,
ఆయన తల్లి బాగోగుల కోసం రూ. 25 లక్షల చెక్‌ను అందించిన కేసీఆర్.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** వరంగల్ జిల్లా నల్లబెల్లి నివాసంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కేసీఆర్. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండల కేంద్రంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన కుటుంబానికి 2 కోట్ల 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం 2 కోట్లు ఆయన తల్లి బాగోగుల కోసం 25 లక్షల



రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నుండి నల్లబెల్లి వరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ప్రజల సమస్యలను వెలికి తీసేందుకు అక్షరాయుధం గా పనిచేసేవే పత్రికలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా అక్షరాయుధం పత్రిక ఫౌండర్ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ బీహెచ్ఈఎల్ ఎస్సీ వైస్ ప్రెసిడెంట్ బి హెచ్ ఈ ఎల్ ఆల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ముఖ్యఅతిథిగా నేతిపూడి సామ్రాట్ పాల్గొని అక్షరాయుధం పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సామ్రాట్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని అందించేందుకు కృషి చేస్తున్న పత్రిక సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన అక్షర యుద్ధం పత్రిక ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ వాటిని పరిష్కరించేందుకు సంబంధించిన ప్రజా ప్రతినిధి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ముందంజలో ఉండాలని అక్షరాయుధం పత్రిక ఫౌండర్ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ కు పలు సూచనలు చేశారు.ఫౌండర్ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలికి తీసేందుకు అక్షరాయుధం పత్రిక ఆధ్వర్యంలో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిపల్లి రాములు , నాగేటి నారాయణ , చకిలం సంతోష్ ,కుమార్ సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**హనుమకొండ: ఆగస్టు 9 రన్ న్యూస్** ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

## తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ తో స్వర్గీయ పెద్దికి ఘనంగా నివాళులర్పించిన

: పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపీ రవిచంద్ర

**నల్లబెల్లి ఆగస్టు 09 (రన్ న్యూస్)** బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి



కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన ఉద్యమ సహచరుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు, అధైర్య పడొద్దని పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు.కేసీఆర్ నల్లబెల్లిలోని నివాసంలో ఆదివారం దివంగత నేత సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి,ఆయన తల్లిని,సతీమణి స్వప్న, కుమారుడు, కూతురు, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా కేసీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు డాక్టర్ తాటికొండ రాజయ్య,గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి,గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు తదితర ప్రముఖులు ఉన్నారు.

## అనారోగ్యంతో భూమ సమ్మక్క ముదిరాజ్ మృతి నివాళు లర్పించిన గ్రామ ముదిరాజ్ సంఘం కుల పెద్దలు

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో



**దుగ్గొండి ఆగస్టు 09( రన్ న్యూస్)అనారోగ్య రీత్యా** పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సలహాదారులు జటబోయిన రాజు అత్తమ్మ సమ్మక్క అనారోగ్యంతో పరమాపదించారు... పిఆర్ ముదిరాజ్ సేవా సమితి గ్రామ శాఖ అధ్యక్షులు సోనబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ కుల సంఘం పెద్దలు దండు నరసయ్య దండు రవి ముదిరాజ్ లు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.. కనీసం ఉండటానికి ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి చెందిన భూమ సమ్మక్క ఆడ పిల్లలకు అండగా ఉంటామని తెలియపరుస్తూ వారి పవిత్రమైన ఆత్మ శాంతి చేకూరాలని ముదిరాజ్ సంఘం కుల పెద్దలు భగవంతున్ని వేడుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి గ్రామ అధ్యక్షులు సోనబోయిన రాజు సలహాదారులు జట్టబోయిన రాజు ముదిరాజ్ కుల సంఘం పెద్దలు దండు నరసయ్య దండు రవి మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తేప్ప రాంబాబు జట్టబోయిన రవి దండు కుమారస్వామి డీకే దండు రవి భాష బోయిన వేణు భాషా బోయిన రాజు పోలబోయిన శివ ముదిరాజ్ పీఆర్ ముదిరాజ్ సేవా సమితి నాయకులు దండు చిరంజీవి ముదిరాజ్ పాల్గొన్నారు..

## గుంటూరు శివ స్వామి

శైవక్షేత్రంలో అంగరంగ వైభవంగా





**గుంటూరు ఆగస్టు 09 (రన్ న్యూస్)** హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో కళా ఉత్సవం పేరుతో గుంటూరులో శివ స్వామి వారి ఆశీస్సులతో శైవక్షేత్రంలో అంగరంగ వైభవంగా ఆగస్టు నెల 6,7,8 వ తేదీలలో ఈ ఉత్సవాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల ఆధ్వర్యంలో కొంతమంది విశిష్ట కళాకారులను ఎంపిక చేసి ఈ కార్యక్రమం జరపడం జరిగింది ఇందులో భాగంగా వరంగల్ నుంచి భువనకృతి నృత్య కళాక్షేత్రం, వరంగల్ నుండి పిల్లలమర్రి శ్రీతీ పాల్గొని జూనియర్ కేటగిరీలో తన యొక్క ప్రతిభను చూపించి గోల్డ్ మెడల్ ప్రశాంతత్రాన్ని అందుకోవడం జరిగింది.

# నేటి మన పెళ్లిళ్లలో చేస్తున్న పొరపాట్లు!..

అభాసు పాలవుతున్న సంసారాలు..!

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** 1. మాంగళ్య ముహూర్తానికి ప్రాధాన్యత ఇవ్వకపోవటం. ఫలితం: దీనివలన వచ్చే నష్టం మనోవైకల్యం, చిత్తచాంచల్యం, అన్యోన్యత లేకపోవటం.. భార్యా భర్తలు మంచి సంతానం పొందకపోవటం..! 2. జీలకర్ర బెల్లం పెట్టాక వధువరులు ఒకరి కళ్లలో ఒకరు చూపులు నిలపకపోవటం. ఫలితం: దీనివల్ల కలిగే నష్టం వారి మధ్య ప్రేమ లోపించటం..! (వీడియోలు ఫోటోల వైపు మాత్రమే చూడటం) (ఫోటోలు తీపి జ్ఞాపకాలే కానీ ధర్మం ఆచరించాకే మిగతావి) 3. ఫోటోలు వీడియోలపై తమ దృష్టంతా ఉంచటం. ఫలితం: దీనివలన కలిగే నష్టం సంస్కారం లోపించటం... 4.తలంబ్రాల కు బదులు థర్మాకోల్ మరియు రంగుల గుండ్లు పోసుకోవటం. ఫలితం: దీనివలన బంధు ద్వేషం, ఆర్థిక ఇబ్బదులు...!5.బంధువులు చెప్పులు వేసుకొని కళ్యాణ మండపం లోనికి రావటం వధూవరులని ఆశీర్వదించటం. ఫలితం: దీనివలన మంటపంలో ఉండే దేవతలు వెళ్లిపోయి జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొనటం..! 6.బఫే భోజనాలు. ఫలితం: దీనివలన అన్నదాన ఫలితం పొందక పోవటం.! 7.వేదమంత్రాలు మైకుల్లో వినకుండా వాటి స్థానంలో సినిమా పాటలు వినటం.. ఫలితం: దీనివలన దైవ కటాక్షం దూరమవ్వటం..! ఇవేకాక ఇంకా చాలా పొరపాట్లు ఉన్నాయి. అవన్నీ గ్రహించి శాస్త్రీయ విధానంగా వివాహం జరుపుకొని భగవంతుడి కృపకు పాత్రులై మంచి జీవితం గడుపుతూ మంచి సంతానం పొంది పదిమందికీ ఆదర్శంగా నిలవండి... అందరికి చెప్పండి, తెలిసినవారు చెప్పకపోతే తప్పు,చెప్పినా వాడు పాటించక పోతే వాడి కర్మ. ఇవి శాస్త్రం లో ప్రతి పనీ ఒక నిర్దుష్ట లక్ష్యం కోసం ఏర్పాటు చేశారు.వాటిని పాటించకుండా వెర్రి తలలు వేస్తే ఏమి జరుగుతుంది అని, ఆలోచనతో ఒక 15000 మంది దంపతులపై గడచిన 20 సంవత్సరాల నుంచి అబ్జర్వేషన్ చేస్తున్న ఒక పండితుల టీం చేసిన కృషికి అక్షర రూపం ఈ వ్యాసం. అందరికి అందించండి. అందరూ హిందూ వివాహ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యం నెరవేరేటట్లుగా తెలియచెప్పి ఆచరింపచేస్తారని ఆశిస్తూన్నాను. మీ మన్నెం వీరేందర్ రెడ్డి సీనియర్ పాత్రికేయులు.న్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9. వరంగల్ జిల్లా నల్లబెల్లి నివాసంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కేసీఆర్. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండల కేంద్రంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన కుటుంబానికి 2 కోట్ల 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఇద్దరు పిల్లల భవిష్యత్తు కోసం 2 కోట్లు ఆయన తల్లి బాగోగుల కోసం 25 లక్షల రూపాయల




చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట నుండి నల్లబెల్లి వరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో సమగ్ర సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టాలి

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్

**చిన్నకోడూర్ ఆగస్టు 09 (రన్ న్యూస్)** చిన్నకోడూర్: ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో నకిలీ ధ్రువపత్రాల వ్యవహారాలకు తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇటీవల జూనియర్ లెక్చరర్ల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు సంబంధించిన అంశాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, కేవలం ఒక శాఖకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో సర్టిఫికెట్లను సమగ్రంగా పునఃపరిశీలించాలని ఆయన కోరారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత అవసరం ప్రభుత్వ ఉద్యోగం అనేది వేలాది మంది నిరుద్యోగ యువత కల. ఎంతో మంది అభ్యర్థులు సంవత్సరాల తరబడి కష్టపడి చదివి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధిస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో నకిలీ లేదా తప్పుడు ధ్రువపత్రాలతో ఎవరైనా ఉద్యోగం పొందితే అది నిజాయితీగా పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం అవుతుందని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి విద్యార్హతలు, కులం, స్థానికత, అనుభవం, ఇతర అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను సంబంధిత బోర్డులు, విశ్వవిద్యాలయాలు, సంస్థల ద్వారా నేరుగా ధృవీకరించే విధంగా ప్రత్యేక ప్రక్రియను చేపట్టాలని ఆయన సూచించారు. ఫేక్ సర్టిఫికెట్లు తేలితే ఉద్యోగం రద్దు చేయాలి వెరిఫికేషన్‌లో నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి ఉద్యోగం పొందినట్లు నిర్ధారణ అయితే, చట్ట ప్రకారం ఉద్యోగం రద్దు చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఇప్పటివరకు పొందిన ప్రభుత్వ ప్రయోజనాలు, వేతనాలు తదితర అంశాలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నకిలీ ధ్రువపత్రాలను తయారు చేసిన వ్యక్తులు, సంస్థలు లేదా వాటి వెనుక ఉన్న వ్యవస్థపై కూడా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారుల పాత్రపైనా విచారణ జరపాలి నకిలీ ధ్రువపత్రాల ఆధారంగా ఎవరైనా ఉద్యోగం పొందినట్లు నిర్ధారణ అయితే, వాటిని పరిశీలించిన సమయంలో అధికారుల నిర్లక్ష్యం, అవకతవకలు లేదా ఉద్దేశపూర్వకంగా ధ్రువపత్రాల పరిశీలనలో లోపాలు జరిగాయా అనే అంశాన్ని కూడా విచారించాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. నియామక ప్రక్రియలో ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి నిజాయితీగా చదివి, అర్హత సాధించి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 100 శాతం పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సర్టిఫికెట్లను దశలవారీగా వెరిఫికేషన్ చేయించాలని, అనుమానాస్పదంగా ఉన్న ధ్రువపత్రాలను సంబంధిత విద్యాసంస్థలు, బోర్డులు, విశ్వవిద్యాలయాల ద్వారా నేరుగా నిర్ధారించాలని ఆయన కోరారు. నకిలీ సర్టిఫికెట్లతో ఒక్కరు కూడా ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగకూడదు. అదే సమయంలో నిజాయితీగా అర్హత సాధించిన ఒక్క నిరుద్యోగ యువకుడికి కూడా అన్యాయం జరగకూడదు. ప్రభుత్వం సమగ్ర సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలి. నకిలీ సర్టిఫికెట్లు



ఉపయోగించినట్లు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి” అని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల సర్టిఫికెట్ల సమగ్ర వెరిఫికేషన్ చేపట్టాలి. అనుమానాస్పద ధ్రువపత్రాలను సంబంధిత విద్యాసంస్థలు/బోర్డుల ద్వారా నేరుగా ధృవీకరించాలి. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసిన ముఠాలు, సంస్థలపై సమగ్ర విచారణ జరపాలి. నియామక ప్రక్రియలో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు పాల్పడిన అధికారుల పాత్రపై విచారణ చేయాలి. అర్హత ఉన్న నిరుద్యోగులకు న్యాయం జరిగేలా పారదర్శక నియామక వ్యవస్థను బలోపేతం చేయాలి.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన డిజిపి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం పరిశీలన అనంతరం నేర సమీక్ష సమావేశానికి వెళ్లే ముందు డీజీపీ సీవీ ఆనంద్ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు.భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్న నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ కొనసాగుతున్న పనుల వివరాలను డీజీపీకి వివరించారు.కొత్త పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా భవనం రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు.అంతర్గత పరిపాలనా సామర్థ్యం పెంపొందించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి, మెరుగైన నిఘా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు.కార్యాలయ ప్రాంగణంలో ఉపయోగంలో లేని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగించాలని, కొత్త కార్యాలయ భవనానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని డీజీపీ సూచించారు. ప్రజలకు కార్యాలయం సులభంగా కనిపించేలా, సౌకర్యవంతంగా చేరుకునేలా మెరుగైన ప్రాప్యత, స్పష్టమైన దృశ్యమానత ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐజీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ రవి, అడిషనల్ ఎస్పీ లు వినోద్, శ్యాం బాబు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలి

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొలుసు పార్థసారథి



**కలిదిండి, ఆగస్టు 9, రన్ న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిదిండి మండలంలో పాల్గొననున్న “మీ భూమి -- మీ హక్కు” రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల హెలిప్యాడ్, ప్రజావేదిక, తహసీల్దార్ కార్యాలయం, క్యాడర్ సమావేశం, రవాణా, భోజనాలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి యం. శ్రీదేవి, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సీఈవో పి. జగదాంబ, ఆర్డీవో కె. లక్ష్మీప్రసన్న, వివిధ శాఖల అధికారులు, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొత్త నాగబాబు, ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికో ప్రియాంక పరిస్థితి విషమం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** తీవ్రమైన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీతో ప్రియాంక కండిషన్ సిరియస్.తక్కువ జిసిఎస్ తో ఆరోగ్యం మరింత విషమం.ఇంకా వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్న కిమ్స్ టీమ్ ఆఫ్ డాక్టర్స్.ఇంట్యూబేట్ చేసి మెకానికల్ వెంటిలేటర్‌పై ప్రియాంక.ప్రస్తుతం వెంటిలేటర్, ఇతర సపోర్టివ్ తో ప్రియాంక కు చికిత్స.అప్నియా పరీక్షకు ఇంకా సహకరించని ప్రియాంక ఆరోగ్యం.

## పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మకు హాజరై నివాళు లర్పించిన రేషన్ డీలర్లు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** మాజీ సివిల్ సప్లై చైర్మన్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశ దిన కర్మ సందర్భంగా నివాళులు అర్పించిన చెన్నారావుపేట మండల రేషన్ డీలర్స్ సంఘం అద్యక్షుడు తోగరు మల్లారెడ్డి, కార్యదర్శి కె అశోక్, డీలర్లు కె మమత రాజు, చిప్ప లక్ష్మయ్య, బసాని శ్రీను, కె సంజీవ, జి శ్రీదేవి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు సాను బూతి తెలిపారు.

## తెలంగాణ జానపద యూనివర్సిటీ మా హక్కు

జానపదం లేకుండా తెలంగాణ ఉందా

దప్పు కొడితే తెలంగాణ వచ్చింది... ఆ దప్పు కొట్టిన చేతులకు

తెలంగాణ ఏ సంక్షేమం రాలేదని జానపద కళాకారుల

సమావేశం ప్రశ్నించింది

తెలంగాణ జానపద సకల కళల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర

ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్



**పరకాల ఆగస్టు 09 (రన్ న్యూస్)** పరకాలలో ఎఫ్ జె ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జానపద షకలక పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు ఎండి అక్బర్ బాషా వివరించారు తెలంగాణ జానపద సకల పరిరక్షణ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మురళీధర్ దేశ్ పాండే సమావేశంలో ఒక నిమిషం మౌనం పాటించి ఘనమైన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జానపద సకల పరిరక్షణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ హాజరై కళాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఒకవైపు విద్యార్థుల త్యాగాలు, మరోవైపు ప్రజల ఉద్యమం ఉంటే, ఆ ఉద్యమానికి స్వరం ఇచ్చింది జానపద కళాకారులే. గ్రామాల నుండి ఢిల్లీ వరకు తెలంగాణ అస్తిత్వాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతు జానపద కళాకారులదే. తెలంగాణ సమాజం ముందున్న ప్రశ్న ఒక్కటే– “దప్పు కొడితే తెలంగాణ వచ్చింది... ఆ దప్పు కొట్టిన చేతులకు తెలంగాణ ఏమిచ్చింది?”అంటూ నిలదీశారు రాష్ట్రం ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినా తెలంగాణ జానపద కళలకు ప్రత్యేక అకాడమీ లేదు. వేలాది మంది కళాకారులకు సమగ్ర సంక్షేమ విధానం లేదు. అంతరించిపోతున్న కళారూపాలను రక్షించే చట్టబద్ధమైన వ్యవస్థ లేదు. ఒకప్పుడు తెలంగాణలో వందకు పైగా జానపద కళారూపాలు జీవించి ఉండేవి. నేడు వాటిలో అనేక కళారూపాలు అంతరించిపోయే అంచుకు చేరుకున్నాయి. కొన్ని కళారూపాలు ఒకటి లేదా రెండు కుటుంబాలకు మాత్రమే పరిమితమయ్యాయి ఆవేదన వ్యక్తం చేశారు ఒక కళాకారుడు కనుమరుగైతే ఒక వ్యక్తి మాత్రమే కాదు; ఒక చరిత్ర, ఒక వృత్తి పురాణం, ఒక మాండలికం, ఒక వాయిద్యం, ఒక సాంస్కృతిక జ్ఞాన వ్యవస్థ కూడా శాశ్వతంగా కనుమరుగవుతుందని హెచ్చరించారు సకల కళల జేఏసీ చైర్మన్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జానపదం లేని తెలంగాణను ఊహించలేం. దేశంలోని అనేక రాష్ట్రాలు ఇప్పటికే జానపద కళల పరిరక్షణకు సంస్థాగత చర్యలు చేపట్టాయి. కర్ణాటకలో జానపద అకాడమీ, జానపద పరిశోధన సాంస్కృతిక సంస్థలు, పశ్చిమ బెంగాల్‌లో జానపద--గిరిజన సాంస్కృతిక కేంద్రాలు, మహారాష్ట్రలో సాంస్కృతిక అకాడమీలు, పరిశోధన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుభవాలు జానపద కళల సంరక్షణకు ప్రత్యేక సంస్థలు ఎంత అవసరమో స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు

## ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గుమ్మడి.కృష్ణవేణి.



**బూర్గంపాడు ఆగస్టు 9 రన్ న్యూస్ ప్రతినిధి.** ఆదివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ గుమ్మడి.కృష్ణవేణి ఈ సందర్భంగా ఆదివాసి శ్రేణులతో కలిసి ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేసి ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవితో ముడిపడిన జీవితం, ప్రకృతిని దైవంగా భావించే ఆచారంతో తరతరాలుగా ప్రకృతికి హాని చేయకుండా జీవిస్తూ జీవ వైవిధ్యాన్ని కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆదివాసీల హక్కులను ,సంస్కృతిని కాపాడుటలో మనం అందరం భాగస్వాములు కావాలి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలి : మంత్రి సీతక్క**

**మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతున్నాం : ఎమ్మెల్యే జారే**

**మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరులు : కలెక్టర్ అంకిత్**

**అశ్వారావుపేట, ఆగష్టు 9(రన్ న్యూస్) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క), అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేటలోని గిరిజన విద్యా వికాస కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్ డీ ఎఫ్ 2025-26 నిధులతో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. దమ్మపేట మండలం మారెప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీపురుగూడెంలో రూ.10 లక్షలతో నిర్మించిన స్వయం శక్తి గ్రామ మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాయం రమాదేవి తదితరుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి తెలిపారు. నాచారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.1 కోటి అంచనా వ్యయంతో నాచారం సీసీ రోడ్డు నుంచి పల్లె ప్రకృతివనం, సీతారాంపురం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నాగుపల్లి గ్రామంలో కేరళ తరహాలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి పరిశీలించారు. చిన్నారులకు కల్పించిన వసతులు, భవన నిర్మాణం, పరిసరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులకు ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కొత్తూరు గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలోని గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ఇందిరాగాంధీ జీవితాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగిన ఇందిరాగాంధీని దేశం 'ఐరన్ లేడీ'గా గుర్తించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రుణాలను వృథా చేయకుండా ఆదాయం వచ్చే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. కారం పొడి, పసుపు, మామిడి ఆధారిత ఉత్పత్తులు, కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిన్నతరహా యంత్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్థానికంగా తయారు చేసే ఉత్పత్తులకు స్థానిక మార్కెట్తో పాటు హైదరాబాద్, ఇతర పట్టణాల్లో మార్కెటింగ్ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని పేదలు, వితంతువులు, వికలాంగులు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు అందేలా మహిళా సంఘాలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సీతక్కకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. గతంలో డ్వాక్రా మహిళలు చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మహిళా సంఘాలకు భవనాలు, వడ్డీలేని రుణాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, వివిధ ఉపాధి కార్యక్రమాలు అందుబాటులోకి రావడంతో స్థిరమైన ఆదాయ అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అశ్వారావుపేటలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దమ్మపేటలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా మహిళా సంఘాల ద్వారా సేవలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అశ్వారావుపేట మండలానికి మహిళా శక్తి కార్యక్రమాల




కోసం రూ.30 కోట్లు, ములకలపల్లి, అనపర్తిపల్లి, చంద్రకొండ ప్రాంతాలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిర్మిస్తున్న 357 ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి వచ్చే నెలలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించేందుకు సోలార్ పవర్ ప్లాంట్ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాలలకు అవసరమైన స్టిచ్చింగ్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకున్నామని, ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన చెల్లింపులు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక వనరుల ఆధారంగా స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల భవనాలు, ఉపాధి కార్యక్రమాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, మార్కెటింగ్ అవకాశాలను శాఖల సమన్వయంతో వేగవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్డీఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈరోజు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కన్నాయిగూడెం



ఆగస్టు 9 (రన్ న్యూస్) కార్యక్రమం మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ నుండి భారీ ర్యాలీ చేస్తూ అట్టి కార్యక్రమాన్ని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడం బాబు కొమరం భీమ్ విగ్రహం కి పూల మాల వేసి వారు మాట్లాడుతూ మండలంలో ఆదివాసులు ఐక్యత సాధనకై ఉద్యమించాలని ఆదివాసుల కు ఐటిడిఎ ద్వారా మరియు కలెక్టర్ ద్వారా ఆదివాసులకు అన్ని పథకాలు అందించాలని వారు మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాంబాబు జిల్లా కార్యదర్శి బొల్లె భాస్కర్ మరియు ఆదివాసి గ్రామ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు పీర్ల శ్రీనివాస్, సంతోష్, సమ్మయ్య పగడయ్య, రాంబాబు నాగేష్ మనోజ్ యలం మురళీ సర్పంచులు ఉపసర్పంచ్లు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఏటూరునాగారం మండల కేంద్రంలో వై జంక్షన్ దగ్గర,ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడేనాగజ్యోతి



**మంగపేట ఆగస్టు 9 రన్ న్యూస్ )** కొమరం బీమ్ విగ్రహనికి పూలమాల వేసి,ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లి బడే నాగజ్యోతి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు మరియు అభివృద్ధి కోసం ఆదివాసీ సమాజం చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర, సోదరీమణులందరికీ, బడే నాగజ్యోతి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులతో పాటు, మంగపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు జగదీష్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,కోరం సంతోష్, పార్టీ నాయకులు, చిన్ని కృష్ణ ఉడుగుల శ్రీనివాస్ యాదవ్,రావుల రమణ,దీ=ూఎ జిల్లా నాయకులు సిద్దు, సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ కమిటీల ఏర్పాటుపై కాంగ్రెస్ సమీక్ష

**కార్యకర్తల అభిప్రాయాల సేకరణ.. ఆశావహుల పేర్ల నమోదు**

**కష్టపడే కార్యకర్తలకు ప్రాధాన్యత**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్**



**ఐనవోలు, ఆగస్టు 9 (రన్ న్యూస్)** ఐనవోలు మండలంలోని గ్రామ కమిటీల ఏర్పాటు సందడిగా మారింది. ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెం, నందనం,రాంనగర్, ఉడుతగూడెం, లింగమోరుగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియపై ఆదివారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కమిటీల నిర్మాణం తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కమిటీ ఇన్‌చార్జుల సమక్షంలో ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. గ్రామ కమిటీ అధ్యక్ష పదవులతో పాటు వివిధ బాధ్యతలకు ఆసక్తి చూపుతున్న ఆశావహుల పేర్లను నమోదు చేశారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు మోహన్ గౌడ్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ అధిష్టానం తుది నిర్ణయం మేరకు కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సమావేశాల్లో ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో డ్రగ్స్, సైబర్ క్రైమే ప్రధాన సవాళ్లు: డీజీపీ.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.**



**తెలంగాణలో డ్రగ్స్, సైబర్ క్రైమే ప్రధాన సవాళ్లు అని డీజీపీ** తెలంగాణలో మావోయిజం దాదాపు పూర్తిగా కనుమరుగైందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు.మావోయిస్టు బాధిత కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.వరంగల్‌లో పర్యటిస్తున్న ఆయన, ఐపీఎస్‌గా తన ప్రస్థానం ఈ జిల్లాలోనే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైమ్ ప్రధాన సవాళ్లుగా మారాయని, సైబర్ నేరాలతో ప్రజలు భారీగా డబ్బు నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో అధిక లాభాల ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## ప్రపంచ ఆదివాసుల దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 9.** అడవి, ప్రకృతి, మట్టి పరిమళాలను కాపాడుతున్న ఆదివాసీలకు ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అడవితో అనుబంధం, ప్రకృతితో అవినాభావ సంబంధం, మట్టి పరిమళాలను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఆదివాసీలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు.ప్రకృతిని తల్లిగా భావించి, అడవులు, కొండలు, నదులు, వనరులను సంరక్షిస్తూ తరతరాలుగా పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం మన దేశానికి అమూల్యమైన వారసత్వమని, వారి హక్కులు, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.ప్రకృతిని కాపాడే నిజమైన రక్షకులైన ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ ప్రపంచ ఆదివాసుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అభ్యున్నతికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసిసి సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ,నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కాటా ప్రభాకర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములకల మనీష్, కాంగ్రెస్ యువ నాయకులు మెరుగు కిరణ్, గోక వేద ప్రకాష్, షాలుమ్, కాటా అఖిల్, చీకటి శివమణి, ఆదివాసీలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఈగ మల్లేశం



**వర్ధన్నపేట ఆగస్టు 9 (రన్ న్యూస్)** గుండెపోటుతో మృతి చెందిన సట్ల యాదగిరి గౌడ్ కుటుంబాన్ని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సట్ల యాదగిరి గౌడ్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఈగ మల్లేశం, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అడుప రాజు, ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూర్యనారాయణ, సట్ల సదానందం,చిర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**కేశవాపురంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**



**కేశవాపురం, ఆగస్టు 9(రన్ న్యూస్):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేశవాపురం గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాపుల శారద అధ్యక్షతన కొమురం భీమ్ విగ్రహానికి నివాళులర్పించి, జెండా ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపుల శారద మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు కొమురం భీమ్ అని కొనియాడారు. "జల్, జంగల్, జమీన్" అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఆదివాసీ సమాజం కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కొమురం భీమ్ ఆశయాలను ఆదివాసీ యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, తమ హక్కులపై అవగాహన పెంచుకుని సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాపులు శారద, కూనారపు సతీష్, కాపుల నాగరాజు కోరం నాగేంద్ర , తాటి పాపారావు, హిమగిరి వెంకటేశ్వరరావు,వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, సూరిబాబు, రామారావు , , కృష్ణ, సుబ్బారావు, శ్రీను,రాదా, సోడి వెంకటరమణ గ్రామ ప్రజలు, ఆదివాసీ నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొని కొమురం భీమ్‌కు ఘన నివాళులు అర్పించారు.